అవినీతి రహిత పాలన..
అందరికీ సంక్షేమ ఫలాలు

- అందుకే రాష్ట్రానికి మళ్లీ జగన్ కావాలి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


పెద్దిపాలెంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

ఆనందపురం : రాష్ట్ర ప్రజలకు అవినీతి రహిత పాలనతో సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మరలా సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ''ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే'' కార్యక్రమాన్ని మండలంలోని పెద్దిపాలెంలో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబంలోని సభ్యులందరికీ సంక్షేమ పథకాలతో సాయం అందిస్తున్న దేశంలోనే ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డేనని కొనియాడారు. వలంటీరు వ్యవస్థను ప్రవేశ పెట్టి స్థానికంగా అన్ని సమస్యలూ పరిష్కరిస్తూ మంచి పాలన అందిస్తున్నారన్నారు. అందువల్లే మరలా జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. పెద్దిపాలెంలో సుమారు 8 వందల కుటుంబాలుండగా అభివృద్ధి, సంక్షేమానికి రూ.23 కోట్లు వెచ్చించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అందుకే మరలా ఆయనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ పథకాలతో కూడిన ఫ్లెక్సీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు బాలరాజు, వైఎస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, సీనియర్ నాయకుడు కాకర్లపూడి వరహాలరాజు, సర్పంచ్ బావిశెట్టి పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మరుపిళ్ల పద్మజ, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, నాయకులు మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు, కూరాకుల వెంకటేష్, గుండు నానాజీ, బావిశెట్టి రాజు, బొట్టా రామకృష్ణ, కొప్పల ప్రభావతి, లెంక రాంబాబు, కోరాడ అప్పలస్వామి నాయుడు, చెన్నా సత్యం, గొలగాని కృష్ణ, చెన్నా రామారావు, రొతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాల కొనసాగింపు

పద్మనాభం: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమం మండలంలోని అనంతవరంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా సీఎం జగన్ సంక్షేమ క్యాలెండర్ ప్రకారం పథకాలు అమలు చేశారని తెలిపారు. దేశంలో పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. అనంతవరంలో నాలుగున్నేర కాలంలో సంక్షేమం, అభివృద్ధి రూపంలో రూ.25 కోట్లు వెచ్చించామన్నారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, కశిరెడ్డి ప్రభాకర్, ఈర్ల ఈశ్వరరావు, బుగత సత్యనారాయణ, మొకర అప్పలనాయుడు, బొలె అప్పలనాయుడు, సుంకర నారాయణరావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విప్లవాత్మక పాలన

కొమ్మాది: పరిపాలన వికేంద్రీకరణ, సాంఘిక భద్రత, సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారతతో రాష్ట్రంలో విప్లవాత్మక పాలన సాగుతోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వాల పాలనలో రాష్ట్రం సంక్షోభంలో ఉంటే నేటి పాలనలో సంక్షేమ రాజ్యంగా మారిందన్నారు. పాలన నచ్చితేనే ఓటు వేయండని అడిగే దమ్ము ఏ నాయకుడికైనా ఉందా అని అడిగారు. విశాఖ – భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు ఆరు లైన్ల బీచ్‌రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, అదేవిధంగా త్వరలో విశాఖ నుంచి పరిపాలన సాగుతుందని తెలిపారు.

అనంతరం మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ నాటి పాదయాత్రలో ప్రజలకు ఏమైతే హామీ ఇచ్చారో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వంద శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అనంతరం 4వ వార్డు చేపలుప్పాడకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మైలపల్లి నూకరాజును ఎమ్మెల్యే ముతంశెట్టి శ్రీనివాసరావు, మాజీ మంత్రి బాలరాజు వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ విధానాలకు ఆకర్షితుడినై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు నూకరాజు తెలిపారు. ముందుగా స్థానిక సచివాలయం సమీపంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ బాడిదబోయిన రాములప్పడు, క్లస్టర్ ఇన్‌చార్జి బోర రామకృష్ణ, కొప్పల ప్రభావతి, జీరు వెంకటరెడ్డి, దూడ అచ్చారావు, ఎరుసు అప్పలకొండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెద్దిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బాలరాజు


అనంతవరంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బాలరాజు

సంతోషంగా రాష్ట్రంలోని పేదలు


అమనాంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బాలరాజు

తగరపువలస: అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలవుతున్నందున రాష్ట్రంలో పేదలంతా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం గురువారం సాయంత్రం భీమిలి మండలం అమనాం పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కులాలను బట్టి శివారు గ్రామాలు ఉండేవని, ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తేడా లేకుండా అన్ని సామాజిక వర్గాలతో కలిసి కొత్త గ్రామాలు వెలుస్తున్నాయన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో డీబీటీ విధానం ద్వారా 1.30 కోట్ల కుటుంబాలకు సంక్షేమ పథకాల కోసం రూ.4.49 లక్షల కోట్లు పంపిణీ చేశారన్నారు. వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు. ప్రతీ ఇంటికీ తండ్రి వలే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్ నిజమైన హీరో అన్నారు. ఓటేసిన వారికి, వేయని వారికి, పొగిడిన వారికి, తిట్టిన వారికి వివక్షకు తావు లేకుండా పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకుడు పి.బాలరాజుతో కలిసి వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దంతులూరి ఉమాదేవి, ఎంపీపీ దంతులూరి వాసురాజు, వ్యవసాయశాఖ సలహా మండలి జిల్లా కన్వీనర్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గాడు వెంకటనారాయణ, లచ్చుబుగత జగదీశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, సమ్మిడి శ్రీనివాసరావు, తుపాకుల పైడిరాజు, పొట్నూరు చంద్రశేఖర్, పూసర్ల ఎర్రయ్య, ఉండబట్ల చిన్నారావు, చిల్ల హరి, శిరిగుడి ఈశ్వరరావు, దుంపల ప్రభాకర్, మేరుగు ఎల్లాజీ, తోట ఎల్లారావు, గాడు తాతినాయుడు, తుపాకుల అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పేద కుటుంబానికి ఆర్థిక సాయం


సూరిబాబుకు నగదు అందిస్తున్న సభ్యులు

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు రాజువీధిలో పేద కుటుంబానికి చెందిన తాళాబత్తుల సూరిబాబుకు గురువారం వీఎస్ఆర్ ఫ్యామిలీ గ్రూప్ తరపున రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన సూరిబాబుకు ఫ్యామిలీ గ్రూప్ తరపున సాయం అందించారు. కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, సభ్యులు లక్కోజు గోపి, ముని రమేష్, కనిమెల్ల రాము, శ్రీను, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

భీమునిపట్నం : విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పి.నాగేశ్వరరావు చెప్పారు. భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హక్కులు, బాధ్యతలు వివరించారు. భీమిలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనందరావు, సెక్రటరీ సూరిబాబు పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలిస్తాం

పద్మనాభం: కో – ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులకు పంట రుణాలు మంజూరు చేస్తామని భీమునిపట్నం డీసీసీబీ మెనేజర్ బి.వెంకట అప్పారావు అన్నారు. మండలంలోని తునివలస సచివాలయంలో ఘర్ ఘర్ అభియాన్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకట అప్పారావు మాట్లాడుతూ ఎకరాకు వరి పంట మీద రూ.40 వేలు, చెరకు పంటకు రూ.75 వేలు రుణాలు మంజూరు చేస్తామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులున్న వారికి ఏడు శాతం వడ్డీపై రూ.3 లక్షలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకర బంగారప్పడు, సూపర్‌వైజర్ వై.శ్రీనివాసరావు, రెడ్డిపల్లి పీఏసీఎస్ సీఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అరటి కాండంతో ప్లేట్లు, కప్పుల తయారీ


ప్లేట్లు, కప్పులు తయారు చేసిన విద్యార్థులు

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు రాయప్పాలెం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎస్.విజయదుర్గ (8వ తరగతి), వి.నందకిషోర్ (6వ తరగతి) గైడ్ టీచర్ బి.శైలజ సూచనలతో అరటి వ్యర్థాలతో ప్లేట్లు, కప్పులు తయారు చేసి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో వీరిని ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి అభినందించారు. భలే భలే అరటి పేరుతో పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్యం కోసం చేసిన ఈ ప్రయోగం భీమిలిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ఆకట్టుకుంటోంది. అరటితోటల పెంపకాన్ని ప్రోత్సహించడంతోపాటు అనుబంధంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని ఉపాధ్యాయురాలు శైలజ తెలిపారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

పద్మనాభం: లైసెన్సు, అనుమతులు లేకుండా బాణసంచా అమ్మితే చర్యలు తీసుకుంటామని సీఐ ఎస్.సన్యాసినాయుడు హెచ్చరించారు. అనధికారికంగా బాణసంచా నిల్వ చేసినా, అమ్మినా 112 నంబర్‌కు స్థానికులు సమాచారమివ్వాలని కోరారు.

కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

సమీక్షలో జేసీ విశ్వనాథన్


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ కేఎస్ విశ్వనాథన్

కొమ్మాది: తప్పులు లేని కచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడం లక్ష్యం కావాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డూప్లికేట్ ఓట్లు తొలగించే క్రమంలో జాగ్రత్త వహించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ సూచించారు. బీచ్‌రోడ్డు రుషికొండలో గల ఏ1 గ్రాండ్‌లో భీమిలి, విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితాపై ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లతో గురువారం ఉదయం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ ప్రకారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరి పేరు మీద రెండు ఓట్లు ఉన్నా బీఎల్‌వోలు స్వయంగా ఆయా ఇళ్లకు వెళ్లి పరిశీలించాలని, డూప్లికేట్ ఓట్ల తొలగింపులో సంబంధిత ఓటరు నుంచి సమ్మతి తీసుకోవాలని స్పష్టం చేశారు. చిరునామా మారినా, వలస వెళ్లిపోయినా వారి వివరాలు కచ్చితంగా తెలుసుకోవాలని, అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. బీఎల్‌వోలు ఓటు సవరణను ఈఆర్వో 2.0 ద్వారా ఆన్‌లైన్‌లో తప్పక అప్‌లోడ్ చేయాలన్నారు. ఒకే ఇంటిలో పది మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నవి, వంద సంవత్సరాలు పైబడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓట్ల జాబితా సవరణలో డూప్లికేటు తొలగింపులో అనుసరించాల్సిన నిబంధనలు వివరించారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అందరూ తప్పకుండా పాటించాలని తెలిపారు. సమావేశంలో వీఆర్‌వో కె.మోహన్ కుమార్, ఆర్‌డీవో భాస్కర్‌రెడ్డి, ఉప తహసీల్దార్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సుత్తమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి సిద్ధం


చిప్పాడలో సమావేశమైన గ్రామపెద్దలు

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడలో సుత్తమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెల 23న ఉదయం 6.42కు బాలాలయం నిర్మించడానికి తీర్మానించారు. ఇది పూర్తయిన వెంటనే కొత్త ఆలయానికి భూమి పూజ చేసి నూతన ఆలయాన్ని నిర్మించనున్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వరకు బాలాలయంలోనే పూజలు నిర్వహించనున్నారు. 2024లో అమ్మవారికి పండగ కూడా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సరగడ రఘునాథ రెడ్డి, వెంపాడ సూరిబాబు, సరగడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పక్కన పశు మాంస వ్యర్థాలు

అధికారులు హెచ్చరించినా తీరుమార్చుకోని వ్యాపారులు


జాతీయ రహదారిని ఆనుకుని వెంకటేశ్వర మెట్టపై పశు మాంస వ్యర్థాలు


పశు మాంస వ్యర్థాలు పడేసి ద్విచక్ర వాహనంపై వెళ్లిపోతున్న వ్యక్తులు

తగరపువలస : జీవీఎంసీ శానిటేషన్ అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ వ్యాపారులు పశువుల మాంసం వ్యర్థాలు రోడ్ల పక్కన ఇష్టారాజ్యంగా పడేస్తున్నారు. ఇటీవల బంగ్లామెట్ట, వెంకటేశ్వరమెట్టపై మాంసం వ్యర్థాలను చూసి శుభ్రం చేయించిన శానిటేషన్ అధికారులు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లించారు.

అయినప్పటికీ మాంసం వ్యాపారుల తీరు మాత్రం మారలేదు. గురువారం సాయంత్రం ఇద్దరు వ్యాపారులు ద్విచక్ర వాహనంపై డబ్బాతో మాంసం వ్యర్థాలు తీసుకొచ్చి వెంకటేశ్వరమెట్ట వద్ద జాతీయ రహదారిపై వంతెన ముఖ ద్వారం పక్కన పడేసి వెళ్లిపోయారు. ఇది చూసిన స్థానికులు ఫొటోలు తీసి జీవీఎంసీ అధికారులకు పంపించారు. మాంసం వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మాంసం వ్యర్థాలు వేయడం వల్ల వాతావరణం, తాగునీరు, గాలి కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పరిశోధన పత్రాల ప్రచురణతో గుర్తింపు

కొమ్మాది: విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అధ్యాపకులు బోధనతోపాటు పరిశోధనలు చేయడం, వాటిని ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురించేలా కృషి చేసినప్పుడే అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని, అందుకు తగినంత ముందస్తు శిక్షణ అవసరమని బెంథెమ్ సైన్స్ ప్రచురణ సంస్థ అకడమిక్ రిలేషన్ డైరెక్టర్ డాక్టర్ గరేత్ డైక్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన బెంథెమ్ సైన్స్ వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. తాము 160కి పైగా ముద్రణ, ఆన్‌లైన్ జర్నల్స్‌ను ప్రచురిస్తున్నామని, వీటికి దాదాపు 30 శాతం శాస్త్ర విజ్ఞాన పరిశోధన పత్రాలు భారతీయ విశ్వవిద్యాలయాల్లో నుంచి అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బెంథెమ్ సైన్స్ గ్లోబల్ లైసెన్సింగ్ అధిపతి డాక్టర్ లేటిన్ స్మార్ట్, భారతీయ విభాగం ప్రతినిధి కమల్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు


ఆలయ ప్రదక్షిణ చేస్తున్న వేద పండితులు, ఎంపీపీ రాంబాబు, తదితరులు

పద్మనాభం: పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం విశేష పూజలు చేశారు. ఉదయం విశ్వక్షేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ఠాపన, నిత్య హోమాలు చేశారు. సాయంత్రం స్వామి వారికి మూల మంత్ర హోమం, పవిత్రాలు అభిమంత్రణ, మహా శాంతి హోమం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు తాలాడ పద్మనాభం, తాలాడ నరిసింహనాయుడు, తాలాడ పైడిరాజు, కంటుబోతు రాజన్న భక్తి బృందం సభ్యుడు మొకర సన్నిబాబు పాల్గొన్నారు.

గీతం విద్యార్థుల 'జి బజార్'

కొమ్మాది: ఎంబీఏ, బీబీఎం తదితర కోర్సులు అభ్యసించే మేనేజ్‌మెంట్ విద్యార్థుల్లో వాణిజ్య నైపుణ్యాలు పెంచడానికి, చిన్నపాటి వ్యాపారాల్లో మెలకువలు అర్థం చేసుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో గురువారం జి బజార్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన గృహ అలంకరణ వస్తువులు, గ్రీటింగ్ కార్డులు, ఫుడ్ స్టాల్స్‌ను జి బజార్‌లో ఏర్పాటు చేశారు. దీనిని ప్రో వీసీ వై.గౌతమ్‌రావు ప్రారంభించారు.

14 నుంచి కార్తీక మాసోత్సవాలు

పీఎం పాలెం : స్థానిక శ్రీ శృంగేరీ శంకర మఠంలో ఈ నెల 14 నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయని మఠం గౌరవ ధర్మాధికారి జగర్లపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగు సోమవారాలు, 2 ఏకాదశ పర్వదినాల్లో శ్రీ ఉమాసిద్ధేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన, ప్రత్యేక అభిషేకాలు చేస్తామని తెలిపారు. రోజూ స్వామికి రుద్రాభిషేకాలు, 19న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తామని ఆయన తెలిపారు.

రామాలయంలో అన్నదానం


అన్నదానం ప్రారంభిస్తున్న అక్కరమాని మంగరాజు, తదితరులు

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు రామాలయంలో గురువారం స్వాములు, భక్తులకు అన్నసమారాధన జరిపించారు. అర్చకుడు ఆకెళ్ల రవిగణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మేకల శ్రీను, మల్లిబాబు, పిల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా మహిళా మార్టు కార్యకలాపాలు


రాజశేఖర్‌కు మార్ట్ కార్యకలాపాలు వివరిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శోభారాణి

ఆనందపురం : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న వైఎస్సార్ చేయూత మహిళా మార్టు కార్యకలాపాలు అద్భుతంగా ఉన్నాయని ప్రిన్సిపల్ సెక్రటరీ (పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్) బి.రాజశేఖర్ కితాబునిచ్చారు. ఆనందపురంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చేయూత మహిళా మార్టుని సెర్ప్ సీఈవో ఇంతియాజ్, స్త్రీ నిధి ఎండీ కె.వి.నాంచారయ్యతో కలిసి గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మార్ట్‌లో ఉన్న వస్తువులు, వాటి ధరలు, వాటిపై ఇస్తున్న రాయితీలను అడిగి తెలుసుకున్నారు. ముడి సరకుల కొనుగోలు, ప్యాకింగ్ చేసే విధానం, మూలధనం సమకూర్చుకునే విధానంపై స్థానిక సిబ్బంది అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలను వినియోగించి మార్ట్‌ని అభివృద్ధి పథంలో నడిపించి లాభాలు ఆర్జించాలని సూచించారు. మార్ట్ పురోభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శోభారాణి, భీమిలి ఏరియా కో – ఆర్డినేటర్ సత్యంనాయుడు, ఎంపీడీవో లవరాజు, ఏపీఎం నాగభూషణరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


విద్యార్థులను అభినందిస్తున్న శ్రీబాసర డిగ్రీ కళాశాల చైర్మన్ రమేష్

తగరపువలస : ఆంధ్ర విశ్వవిద్యాలయం గురువారం విడుదల చేసిన నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో చిట్టివలస శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని చైర్మన్ బి.నరసింగరావు తెలిపారు. పది పాయింట్లకు ఎంపీసీఎస్‌లో ఎం.లోహిత 9.43, శైలజ 9.1 పాయింట్లు సాధించారన్నారు. 23 మంది విద్యార్థులు 8 పాయింట్లు దాటి ఉత్తీర్ణులయ్యారన్నారు. కళాశాల ఉత్తీర్ణత 95 శాతం నమోదయిందన్నారు. వీరిని ప్రిన్సిపాల్ జరజాపు సతీష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.చిట్టిరెడ్డి అధ్యాపకులు అభినందించారు.

- శ్రీబాసర డిగ్రీ కళాశాలకు చెందిన ఎస్.గాయిత్రి, డి.హర్షిత ఎంపీసీఎస్‌లో 9.6 పాయింట్లు సాధించినట్లు చైర్మన్ పూడి రమేష్ తెలిపారు. అలాగే 25 మంది 9 కంటే ఎక్కువ పాయింట్లు సాధించారన్నారు. విద్యార్థులను ఆయనతోపాటు ప్రిన్సిపాల్ చప్పా సురేష్, వైస్ ప్రిన్సిపాల్ మీసాల శ్రీనివాసరావు అభినందించారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఫిర్యాదు


పాక్షికంగా తొలగించిన నిర్మాణం

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ తగరపువలస సర్వే నంబర్ 10/4, 10/5, 10/6, 10/7లో జాతీయ రహదారిని ఆనుకుని చేపట్టిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరుతూ కాపులుప్పాడకు చెందిన మరుపిల్ల రామారావు అనే వ్యక్తి ఈ నెల 6న టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ 2002లో జాతీయ రహదారుల విస్తరణ సమయంలో స్వాధీనం చేసుకున్న 20 సెంట్ల భూమికి నష్టపరిహారం పొందిన వ్యక్తి ప్రస్తుతం అనుభవంలో ఉన్న వ్యక్తికి తిరిగి విక్రయించారని ఆరోపించారు. ప్రస్తుతం నిబంధనల ప్రకారం జాతీయ రహదారికి వంద అడుగుల దూరం వరకు నిర్మాణాలకు అనుమతి లేకపోయినా జీవీఎంసీ, హైవే అధికారులు ఎలా అంగీకరించారని ప్రశ్నించారు. తన ఫిర్యాదుపై బుధ, గురువారాల్లో వచ్చిన అధికారులు తూతూ మంత్రంగా నిర్మాణాలు తొలగించారన్నారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్టు తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నింగిబోతు జనార్ధనరావు అనే వ్యక్తి ఈ వివాదాస్పద స్థలానికి సంబంధించి రామారావుపై గతంలో రౌడీషీట్ తెరిచినట్టు ఆరోపిస్తూ కొన్ని పేపర్ క్లిప్పింగులు విడుదల చేశారు.